RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

| హైదరాబాద్ | ఆదివారం, మే 31, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 41 | పేజీలు: 8 | వెల : రూ.1 |
|---|---|---|---|---|---|---|



భారీ కుట్ర భగ్నం



### ప్రభుత్వ ఉపాధ్యాయులంతా
## టెట్ పాసవ్వాల్సిందే

### అన్ని రివ్యూ పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు

### టెట్ అర్హత గడువు రెండేళ్ల నుంచి మూడేళ్లకు పొడిగింపు

ప్రభుత్వ ఉపాధ్యాయులంతా టెట్ రాసి నిర్ణీత సమయంలో అర్హత సాధించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందు నియమితులై, ఇంకా ఐదేళ్లకుపైగా సర్వీస్ ఉన్న టీచర్లు రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని 2025 సెప్టెంబరు 1న తాను ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివిధ ఉపాధ్యాయ సంఘాలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. అయితే టెట్ అర్హత సాధించడానికి వారికి ఇదివరకు ఇచ్చిన రెండేళ్ల గడువును మూడేళ్లకు పెంచింది. అంటే ఇదివరకు 2027 ఆగస్టు 31 వరకు విధించిన గడువును ఇప్పుడు 2028 ఆగస్టు 31కి పొడిగించింది. ఈ ఒక్క ఉపశమనం మినహా పాత తీర్పు అంతా యథావిధిగా అమలులో ఉంటుందని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన తీర్పులో పేర్కొంది..

# ఎస్ఐఆర్‌పై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి : సీఎం రేవంత్

## ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా పార్టీ నాయకులు పనిచేయాలి



హైదరాబాద్, మే 30 (వాయిస్ టుడే): ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియపై అందరూ అవగాహన పెంచుకోవడం సంతోషకరమైన విషయమని ముఖ్యమంత్రి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎదురయ్యే ఇబ్బందులను పార్టీ నాయకులు గుర్తించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. శనివారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల లంబాడీలు, ఆదివాసీలు, వలస కార్మికులు, మహిళలు, దళితులు, మైనార్టీలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వలసలు వెళ్లిన వారి ఓట్లు తొలగిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని, సరైన సమన్వయంతో పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా కాపాడవచ్చని ఆయన అన్నారు. గతంలో బూత్ ఎన్‌రోలర్ల సహకారంతో కేవలం 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ సభ్యత్వాలు నమోదు చేశామని గుర్తు చేశారు. ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా సన్మానం చేయించిన విషయాన్ని ప్రస్తావించారు. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన ఎన్‌రోలర్లను ఎస్ఐఆర్ ప్రక్రియలో కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి 119 అసెంబ్లీ నియోజకవర్గాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని సూచించారు. అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌లు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు ప్రతి పది రోజులకు ఒక రోజు పూర్తిగా పార్టీ కార్యక్రమాల కోసం కేటాయించాలని, కార్యకర్తలను నేరుగా కలవాలని సూచించారు. తాను కూడా ప్రతి పది రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కలుస్తానని, నెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయిస్తానని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు సహా ప్రతి ప్రజాప్రతినిధి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, ఇందులో ఎవరికి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. మాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు, సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. దాదాపు అన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి వేలాది మంది సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని, నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు బూత్ స్థాయిలో

(మిగతా 2వ పేజీలో)



## డికె పదవీ స్వీకారానికి సిద్ధం

నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు, మరెన్నో విజయాలు.. పార్టీకి ట్రబుల్ షూటర్గా, ప్రత్యర్థులకు 'కనకపుర బండ'గా పేరుపొందిన ఒక క్షేత్రస్థాయి నాయకుడు ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయనే కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయానికి సమర్పించారు. దీంతో డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధమైంది. అయితే ఈ స్థాయికి చేరడానికి ఆయన ప్రయాణం పూలపాన్పు కాదు. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై 'అపజయం ఎరుగని నేత'గా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో 'ట్రబుల్ షూటర్' అనే పేరు స్థిరపడింది. అయితే, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తిహార్ జైలులో గడపాల్సి వచ్చింది

## బద్రీనాథ్ యాత్రకు మహా రద్దీ: 30 కి.మీ. ట్రాఫిక్‌జామ్‌తో యాత్రికుల నరకయాతన!



- బద్రీనాథ్ యాత్ర మార్గంలో భారీగా నిలిచిన ట్రాఫిక్
- జోషీమఠ్ వద్ద 30 కిలోమీటర్లమేర స్తంభించిన వాహనాలు
- తిండి, నీరు లేక గంటల తరబడి యాత్రికుల అవస్థలు
- ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు రంగంలోకి దిగిన అధికారులు
- వన్‌వే విధానం ద్వారా వాహనాలను పంపిస్తున్న పోలీసులు

### బాల్యవివాహాలు, గృహహింస..
## దక్షిణాదిన తెలంగాణలోనే అత్యధికం



- భారతీయుల గుండె లయ తప్పుతోందన్న జాతీయ సర్వేలు
- దేశంలో 60 శాతానికి పైగా మరణాలకు అసాంక్రమిక వ్యాధులే కారణం
- ఆందోళనకరంగా పెరుగుతున్న గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం కేసులు
- మహిళల్లో గణనీయంగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం, బ్యాంకు ఖాతాలు



### మంత్రాలయం వద్ద విషాదం..
## తుంగభద్రలో ఐదుగురు గల్లంతు

- మృతుల్లో ఐదేళ్ల బాలుడు, హైదరాబాద్‌కు చెందిన తండ్రీకొడుకులు
- సత్యనారాయణ వ్రతం తర్వాత స్నానానికి వెళ్లి ప్రమాదం
- గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

# నిప్పుల కొలిమిలా తెలంగాణ



హైదరాబాద్, మే 30, ( వాయిస్‌టుడే) : తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత పీక్ స్టేజ్‌కు చేరింది. పది జిల్లాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండగా.. వడదెబ్బ కారణంగా శుక్రవారం ఒక్కరోజే వివిధ జిల్లాల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని 46 మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీస్తున్నాయి. మరో రెండు రోజుల పాటు ఈ వడగాలుల తీవ్రత కొనసాగుతుందని.. అయితే ఆదివారం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జూన్ 1వ తేదీ తర్వాతే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని వెల్లడించింది.తెలంగాణ రాష్ట్రంలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. వేసవి తీవ్రత రోజురోజుకూ ఎక్కువవుతుండటంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. రాష్ట్రంలోని దాదాపు పది జిల్లాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి దూసుకుపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా నిప్పుల కొలిమిని తలపిస్తోంది. శుక్రవారం నమోదైన గణాంకాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ ప్లానింగ్ సొసైటీ అందించిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతాల్లో 46.2 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో 45.6 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 45.4 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మునగాలలో 45.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, ములుగు జిల్లా వెంకటాపూర్, వరంగల్ జిల్లా సంగెం ప్రాంతాలలో సైతం రికార్డు స్థాయిలో 45.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భారీ ఉష్ణోగ్రతలకు తోడు తీవ్రమైన వడగాలులు తోడవడంతో రోడ్లన్నీ మధ్యాహ్నం వేళ

(మిగతా 2వ పేజీలో)

# చిన్న కాంట్రాక్టర్లకు ఇచ్చిన నిధులు, టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి : కేటీఆర్

### జీవో 17 రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది

### 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 50వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం



హైదరాబాద్, మే 30 (వాయిస్ టుడే): చిన్న కాంట్రాక్టర్లకు విడుదల చేసిన నిధులు, కేటాయించిన టెండర్లు మరియు ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన జీవో నెం.17ను రద్దు చేసి, బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వర్గాలకు న్యాయం చేయకుండా జీవో 17 తీసుకొచ్చి, గురుకుల పాఠశాలలకు సంబంధించిన సరఫరా టెండర్లను పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంట్రాక్టులు కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, రెగ్యులర్ ఎంఈఓలకు పదోన్నతులు కల్పించాలి

## కాలం చెల్లిన ఇంటిగ్రేటెడ్ సర్వీస్ రూల్స్‌ను పూర్తిగా రద్దు చేయాలి



సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): పటిష్టమైన విద్యా వ్యవస్థకు పరిపాలన పర్యవేక్షణకు అత్యంత కీలకమైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ లకు పదోన్నతులు లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ పర్యవేక్షణ కొంటుపడిందని, వెంటనే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు రెగ్యులర్ ఎంఈఓ లకు పై స్థాయి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ ఇంద్ర పార్క ధర్నా చౌక్ వద్ద టీఎస్జిహెచ్ఎంఏ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు కోదండరాం, మల్కా కొమరయ్య, శ్రీపాద రెడ్డి అరుణ్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఎస్టియు అధ్యక్షుడు సదానంద గౌడ్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, పలు సంఘాల నాయకులు హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. ఈసందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, స్టేట్ గజిటెడ్ ప్రధానోపాధిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రాజా గంగారెడ్డి లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి కాలం చెల్లిన ఇంటిగ్రేటెడ్ సర్వీస్ రూల్స్ పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అనుగుణంగా ప్రత్యేక విద్యా సేవ నిబంధనలను ప్రవేశపెట్టాలనీ కోరారు. చాలాకాలంగా నిలిచిపోయిన ప్రమోషన్లు, హెడ్మాస్టర్ ల బదిలీలు, నిర్ణీత కాలపర్మితిలోగా పూర్తి చేయాలన్నారు. ఈ డిమాండ్లు పరిష్కారం అయితే విద్యా వ్యవస్థలను ప్రధాన ఉపాధ్యాయులకే కాకుండా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్ కు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉన్న ప్రధానోపాధ్యాయులకు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రయోజనం కలుగుతుందని, దాంతో పాటుగా విద్యావ్యవస్థలో చలనం వస్తుందని , ఒక సంచలనాత్మకమైన మార్పుకు దారి తీసి గుణాత్మకమైన విద్యను అందించేందుకు కారణమవు తుందన్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లకు అనుగుణంగా ప్రతి నాలుగు, ఐదు మండలాలకు కలిపి వికేంద్రీకృత విద్యా డివిజన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఇంచార్జ్ సంస్కృతిని వీడి కొత్త డివిజన్లో నిర్వహించడానికి 100% పదోన్నతుల ద్వారా రెగ్యులర్ డివిజనల్ విద్యాధికారులను నియమించాలన్నారు. గత 24 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి పోస్టును మండల సాయి విద్యాధికారిగా అప్డేట్ చేసి, ఆ పోస్టుకు స్కూల్ హెడ్ మాస్టర్ కంటే ఉన్నత హోదా కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ జిల్లా విద్యాశిక్షణ సంస్థలు, కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లలో ఖాళీగా ఉన్న సీనియర్ లెక్చరర్ పోస్టులను తక్షణమే అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల లోకల్ బాడీ మధ్య చిచ్చుపెట్టి వారి సర్వీస్ రూల్స్ సమస్యను కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని, దశాబ్దాల కాలంగా అనుభవజ్ఞులైన ప్రధానో పాధ్యాయుల సేవలను వాడుకోకపోవడం విద్యా వ్యవస్థకు తీరని నష్టమన్నారు. ప్రభుత్వం పదోన్నతుల సమస్యల వెంటనే పరిష్కరించి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వ బడులపై ఆధారపడిన లక్షలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని, అంతిమంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇకనైనా తక్షణమే ప్రభుత్వ స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ మహా ధర్నాలో టీఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్ గౌడ్, కోశాధికారి తుకారం, మురళీకృష్ణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగారంలో పాత విద్యుత్ స్థంభాలు, వైర్లు స్థానంలో కొత్తవి వేయాలి

## విద్యుత్ డీఈ లింగయ్య వినతిపత్రం



నాగారం, మే 30:-(వాయిస్ టుడే): నాగారం గ్రామ పరిధిలో 1972లో వేసిన విద్యుత్ స్థంభాలు, వైర్లు జీర్ణదశకు చేరుకున్నాయనీ, వీటితో ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో తక్షణమే వాటిని తొలగించి కొత్త స్థంభాలు, వైర్లు వేయాలని నాగారంకు చెందిన పలువురు నాయకులు నాగారం డివిజనల్ ఇంజనీర్ (టీజీఎస్పిడిసిల్) లింగయ్యని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు నాగారం గ్రామ పరిధిలో 1972 లో వేసినటువంటి కరెంటు తీగలు శిథిలావస్థకు చేరి గాలివానకు తెగి ప్రాణ నష్టం జరుగుతుందని వివరించారు, గతంలో హనుమాన్ టెంపుల్ దగ్గర జరిగినటువంటి సంఘటన మరియు ఈరోజు ప్రశాంత్ నగర్ లో జరిగిన సంఘటన తెలుపుతూ శిథిలావస్థకు చేరినటువంటి కరెంటు తీగలను స్తంభాలను గుర్తించి, వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై డిఈ లింగయ్య సానుకూలంగా స్పందిస్తూ మంగళవారం వాటిని పరిశీలించేందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, నాయకుకు నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లార్జెస్ట్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్‌లో అద్భుత ప్రదర్శన

## మోసెస్ దేవదాస్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్



సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): లార్జెస్ట్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబరిచిన నగరానికి చెందిన మోసెస్ దేవదాస్ ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 777 మంది సంగీత కళాకారులు పాల్గొన్న "లార్జెస్ట్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ ఎన్సెంబుల్" (అతిపెద్ద ఎలక్ట్రానిక్ కీబోర్డ్ బృందం) ప్రదర్శనలో ఆయన భాగస్వామిగా మారి ఈ అరుదైన రికార్డును సాధించారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 2న సికింద్రాబాద్‌లోని జొరాస్ట్రియన్ క్లబ్‌లో ఈ భారీ సంగీత కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సంగీత కార్యక్రమంలో 777 మంది సంగీత కళాకారులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. అందులో పాల్గొన్న మోసెస్ దేవదాస్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు అధికారిక సర్టిఫికేట్, మెడల్‌ను అందించారు. ఈ అవార్డును వైబిహెచ్ఎం అండ్ హెచ్ఎంఎస్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు పాస్టర్ అగస్టిన్ డిండింగి చేతుల మీదుగా అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ కీర్తిని చాటిన మోసెస్ దేవదాస్‌ను ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

# ఉద్యమకారులకు తగిన గుర్తింపు, న్యాయం జరగాలి

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం



సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యమకారులకు తగిన గుర్తింపు, న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఉద్యమకారుల చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టి లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కేకే కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ... 2014లో ఉద్యమకారుల సంక్షేమ సంఘాన్ని స్థాపించామని, ఉద్యమకారుల సంక్షేమమే తమ సంఘం ఏకైక లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇతర సంఘాలతో కలిసి పోరాటం చేయడంలో ముందుంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆంధ్ర పాలకుల వివక్ష నుంచి పుట్టిందే తెలంగాణ ఉద్యమమని, 2001 నుంచి 2014 వరకు అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తుచేశారు. ఎల్‌బీ నగర్‌లో శ్రీకాంత్ చారి ఆత్మాహుతి తర్వాత ఉద్యమం వేగం అందుకుందని తెలిపారు. డిసెంబర్ 9న యూపీఏ ప్రభుత్వం తెలంగాణపై ప్రకటన చేసినప్పటికీ, ఆంధ్ర నాయకుల కుట్రలతో వెనక్కు వెళ్లిందని విమర్శించారు. అనంతరం జేఏసీ ఆధ్వర్యంలో మళ్లీ ఉద్యమం బలపడిందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారు ప్రభుత్వ సహాయం కోసం కాకుండా గుర్తింపు కోసం పోరాడారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతించినా, న్యాయం కోసం జుడీషియల్ కమిటీ అవసరమని సూచించారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డు, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీలో 1000 ఎకరాలు కేటాయించాలని కోరారు. హామీల అమలులో ఆలస్యం చేస్తే మళ్లీ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు కమిటీలో అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 4న అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించి సూచనలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన వారిని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంక్ బండ్‌కు అనుమతి ఇవ్వలేదని గుర్తుచేశారు. తెలంగాణలో మార్పు కోసం చేసిన పోరాట ఫలితంగా ఇప్పుడు మాట్లాడే అవకాశం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అందరికీ న్యాయం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మళ్లీ ఉద్యమ ఆశయాల సాధన కోసం అవసరమైతే పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఉద్యమకారులందరినీ కలుపుకుని పనిచేస్తామని తెలిపారు. తొలిదశ ఉద్యమకారులపై నమోదైన కేసులు, ఎఫ్ఐఆర్‌లు లేనివిషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. కుటుంబాలు తమ పూర్వీకుల పోరాటాన్ని గుర్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాములు నాయక్, పాశం యాదగిరి, ముక్కాల సాంబశివరావు, కె.వి. రంగారెడ్డి, పల్లె వినయ్ కుమార్, శ్రవణ్ కుమార్ గుప్తా, బిరెల్లి వెంకటరెడ్డి, కొత్త రవికుమార్, మహేందర్ యాదవ్, కూర రమేష్, వెంకటాచారి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి, మలిదశ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# అమరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్...

సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సాధనకు ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకుంటూ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమోని నాగభూషణం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాదు గన్ పార్క్ వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. మే 26న లలితక్క వర్ధంతి, జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరుల వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కడమంచి రాంబాబు, కోశాధికారి ముత్తన్న, హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కొల్లూరి అంజయ్య, నాయకుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ జీవో 31ను రద్దు చేయాలి

## ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సరస్వతి కవుల...



సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ఫార్మాసిటీ జీవో 31ను రద్దు చేయాలని, అక్రమ భూ సేకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టు స్టే ఇచ్చిన భూముల్లో ప్రభుత్వం తక్షణమే పనులు మానుకోవాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సరస్వతి కవుల డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్, ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సామూహిక ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ప్రజా సంఘాల,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సరస్వతి కవుల మాట్లాడుతూ గ్రీన్ ఎక్స్ ప్రెస్ హైవే రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో టీచర్ సిటీ పేరుతో రైతుల భూములను కొల్లగొట్టడం మానుకోవాలని, పర్యావరణాన్ని దెబ్బతీసే ఫార్మాసిటీ , ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ ధర్నాలో కన్నెగంటి రవి, డాక్టర్ కే బాబు మట్టి మనిషి పాండు రంగారావు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఈశ్వరి భాయ్ నగర్ ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలి...

## మేకల కీర్తిహర్షకిరణ్...

## వాటర్ వర్క్స్ డిజిఎం షంషేర్ కు వినతి పత్రం...

సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): బౌద్ధ నగర్ డివిజన్ లోని ఈశ్వరి బాయ్ నగర్ ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలని బిజెపి మహిళా నాయకురాలు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సరిపడా త్రాగునీటిని సరఫరా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డివిజన్ పరిధిలోని సంజీవపురం, ఈశ్వరీబాయి నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యపై బిజెపి సీనియర్ నాయకులు మేకల హర్షకిరణ్ తో కలిసి ఆమె తార్నాక వాటర్ వర్క్స్ డిజిఎం షంషేర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత మూడు రోజులుగా సంజీవపురం, ఈశ్వరీబాయి నగర్‌లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో లో-ప్రెజర్‌తో కేవలం 20 నిమిషాలు మాత్రమే నీరు వదలడం జరుగుతుందన్నారు. కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి సకాలంలో సరిపడా నీరు సరఫరా చేయాలని కోరారు. సమస్యపై డిజిఎం సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని, అధికారంలో ఉన్నా లేకున్నా తాను ప్రజల పక్షాన నిలబడతానని ఆమె తెలిపారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ( S I R) అవగాహనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్. - సికింద్రాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి)



## లాలాపేట్ సాయి నగర్ డబుల్ బెడ్‌రూం పనుల పరిశీలన

### త్వరితగతిన పూర్తి చేయాలని దిశా కమిటీ మెంబర్ శారద మల్లేష్ డిమాండ్

నాచారం (వాయిస్ టుడే):తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట్ సాయి నగర్ డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణ పనులు గత పదేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజలకు అందాల్సిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ సమస్యను సాయి నగర్ డబుల్ బెడ్‌రూం కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే దిశా కమిటీ సమావేశాల్లో పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించి, రైల్వే అధికారులతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, డ్రైనేజీ పనుల ప్రారంభానికి కృషి చేశారు. శనివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద జరుగుతున్న పనులను దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండా కార్తీక రెడ్డి, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వేణు యాదవ్, రవి ప్రసాద్ గౌడ్, ఆర్. కృష్ణమూర్తి, తార్నాక డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, గణేష్, పోచయ్య, బిక్షపతి, నరసింహ, ప్రకాష్, అనిత, వీరన్న, ఆకారపు రమేష్, ఏ. శంకర్ రావు, శ్యామ్, ఏ. నటరాజ్, కర్ణాకర్, ప్రమోద్, ఈవీ నరేష్, సాయి నగర్ డబుల్ బెడ్‌రూం కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ ఆరోగ్య కార్యక్రమం విజయవంతం

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీ నివాసితుల ఆరోగ్య సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఈ రోజు క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ ఆరోగ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి మూలధనమని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన మరియు స్క్రీనింగ్ కార్యక్రమాలు ప్రతి కాలనీలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాతి రెడ్డి, కె. ఇందిర, చంద్రమౌళి, వి. సత్య, కే సి డబల్యూఏ అధ్యక్షులు వి. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ 17వ వార్డు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు (అంజి బాబు) పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, ముందస్తు స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య రక్షణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవలందించిన వైద్య బృందానికి, హాజరైన అతిథులకు మరియు పాల్గొన్న ప్రతి నివాసితుడికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మహిళా వారోత్సవాల్లో మహిళా సాధికారతపై అవగాహన

### - అపురూప కాలనీలో మహిళా సంఘాల సమావేశంలో కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): మహిళా వారోత్సవాల సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు ఆధ్వర్యంలో 292 సాయిబాబా నగర్ డివిజన్లోని అపురూప కాలనీ విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మహిళా సంఘాల గ్రూప్ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి అన్నగారు విచ్చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.అలాగే మహిళల అభివృద్ధి, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరికిరన్, కిరణ్,చందు, బొబ్బ ప్రసాద్, గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, అంజి రెడ్డి, మహిళ సోదరీమణులు పద్మ, ఆసియా, జ్యోతి, బేబీ, మణి, శైలజ, పుష్ప, శోభా, నాగలక్ష్మి, సుగుణ, రామ, పాల్గొన్నారు.

## బహదూర్ పల్లి 294 డివిజన్ రోడ్ ప్యాచ్ వర్కులు పూర్తి స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్ మే 30(వాయిస్ టుడే): వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా, గుంతలమయంగా ఉన్న రోడ్ల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్లను మరమ్మత్తులు చేయించవలసిందిగా అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ వారు సానుకూలంగా స్పందించి ఎక్కడైతే రోడ్లు గుంతల మయంగా ఉన్నాయో వాటి వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులు తెలియజేయడం జరిగింది సహకరించిన అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

**రేవంత్, రాహుల్‌లకు గుణపాఠం చెపుదాం...**

**మాజీ మంత్రి కేటీఆర్...**

**ఒక్క ఏడాది ఆగండి, కాంగ్రెస్‌కు మిత్తితో చెల్లిద్దాం...**

**బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు....**




సికింద్రాబాద్, మే 30 (వాయిస్ టుడే ప్రతినిధి): డిక్లరేషన్ల పేరుతో ఉద్యోగాలు ఇస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి, విద్యావంతులైన యువకులతో ఓట్లు వేయించుకొని ఇప్పటివరకూ ఒక్క హామీ నెరవేర్చక మోసం చేశారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పాలకులను యువత నిలదీయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు ఇచ్చారు. ముషీరాబాద్ నియోజక వర్గ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం కశిష్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ ప్రత్యేక ఓటర్ సవరణ, బి ఆర్ ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు పట్ల పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసంపై రాహుల్ గాంధీనీ యువత నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జిహెచ్ఎంసి పరిధిలో కొత్తగా ఒక్క ఇల్లు కట్టకపోగా, హైడ్రాను తెచ్చి వేలాది ఇళ్లను కూలగొట్టారని ఆరోపించారు. ఒక్క ఏడాది కష్టపడండీ చాలు కాంగ్రెస్ పాలకులకు మిత్తితో సహా చెల్లించే సమయం వస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా ఉద్యోగాలు ఇచ్చిందే లేదు అని, కేవలం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను భర్తీ చేసి చేతులు దులుపుకుందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు లేవని, కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలతో పాటు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడని నిలదీశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా మూడు నెలలలో పిల్లలు పుట్టరు సరే, మరి 30 నెలలైనా పిల్లలు పుట్టకపోతే నిన్ను ఏమని పిలవాలని రేవంత్ రెడ్డినీ ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అని విద్యార్థులను, మద్దతు ధర అంటూ రైతులను మోసం చేశారని విమర్శించారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో చేసింది ఏమీ లేదనీ, పైగా హైడ్రా పేరిట వేల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారనీ చెప్పారు. నాలుగు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామాల్లోనే తిరుగుబాటు మొదలవుతుందనీ, ఒక్క ఏడాది కష్టపడండీ అందరికీ మీత్తితో సహా చెల్లిద్దామన్నారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉంటూ అర్హుల ఓట్లు పోకుండా చూడాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసే ఎన్నికల ఓటర్ల నమోదుకు సంబంధించిన అవకతవకల పైన జాగ్రత్త వహించాలని, అర్హుల ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటెన్సివ్ రివిజన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఆయన పార్టీ తరఫున ఎంపిక చేసిన బీఎల్ఏలు ఏ ఒక్కరి ఓటు తొలగకుండా కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. అదేసమయంలో కాంగ్రెస్, బీజేపీలు అడ్డగోలుగా డబుల్ ఓట్లను, దొంగ ఓట్లను రాయించే ప్రమాదం ఉన్నదని, వాటిని అరికట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ నగరంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బి ఆర్ ఎస్ ఘనవిజయం సాధిస్తుందని, గత పదేళ్ల కాలంలో రాజధానిలో జరిగిన అభివృద్ధి వల్లనే ఇది సాధ్యమైందన్నారు. వచ్చే నెల నుంచి మొదలయ్యే పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని, డిజిటల్ రూపంలో జరిగే ఈ సభ్యత్వానికి సంబంధించి పార్టీ శ్రేణులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ రెండేళ్లు ఆగండి, ఇంకో 50 ఏళ్ళు కాంగ్రెస్ అనే మాట వినపడదు అని వ్యాఖ్యానించారు. సీఎంను మహిళలు బూతులు తిడుతున్నారనీ, అవే నన్ను అంటే బాయిలో దూకి చనిపోయేవాడిని అని, ఎవరు ఏమన్నా సిగ్గు అని రేవంత్ పట్టించుకోవడం లేదన్నారు. నాయకుల చుట్టూ తిరిగితే ప్రయోజనం ఉండదని, ప్రజల కోసం పనిచేసే వారికి పదవులు దక్కుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి అర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పార్టీ నేతలు ఎమ్మెన్ శ్రీనివాస్, ముఠా జై సింహ, నాగేష్ ముదిరాజ్, ఎడ్ల హరిబాబు యాదవ్, ముచ్చుకుర్తి ప్రభాకర్ సహా మాజీ ప్రజాప్రతినిధులు, అదిక సంఖ్యలో నాయకులు, బూత్ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.



## మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం

నాచారం (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వాల ఆదేశాల మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం ఎదీ×ు కళాశాలలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని బీజేపీ జాతీయ నాయకులు శ్రీ మురళీధర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ తివారీ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, క్రమశిక్షణ, ప్రజలతో అనుసంధానం, భవిష్యత్తు రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే విధానాలపై సమగ్ర మార్గదర్శనం చేశారు.ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.జాతీయ నాయకులు మురళీధర్ రావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, సిద్ధాంత నిబద్ధత, క్రమశిక్షణ, నిరంతర ప్రజాసేవ ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సన్నద్ధంగా ఉండాలని సూచించారు.

ఈ శిక్షణా శిబిరంలో జిల్లా పదాధికారులు, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, జిల్లా నాయకులు పద్మయ్య,అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, బాలచందర్, వెంకట్రావు, కోరపాక అంజి, నాచారం డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు, శక్తికేంద్ర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలపై అవగాహన, సంస్థాగత బలోపేతం, ప్రజాసేవ పట్ల అంకితభావమే ఈ ప్రశిక్షణ శిబిరం ప్రధాన లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

### భావోద్వేగానికి గురైన నందమూరి రామకృష్ణ



సికింద్రాబాద్ (వాయిస్ టుడే ):సికింద్రాబాద్ సీతాఫల్ మండి లో పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం సమీపంలో టీడీపీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ సంగీత విభావరి కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ క్యాడర్ బలంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ పునర్వ్యవస్థీకరణ జరుగుతోందని పేర్కొన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. తన తండ్రి ఎన్టీఆర్ ప్రజల కోసం జీవితాంతం కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆకాశం, భూమి, సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో త్యాగాలు చేశారని, నట జీవితంలో పాత్రల కోసం అంకితభావంతో పనిచేస్తూ తన కంటి చూపును కూడా కోల్పోయారని చెబుతూ కంటతడి పెట్టారు. అలాంటి మహానుభావుడి కుమారుడిగా పుట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ, తీగల కృష్ణారెడ్డి, కూన శ్రావన్‌లను టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మిత్ర బృందం నిర్వహించిన ఎన్టీఆర్ సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పరిటాల విజయ్‌కుమార్, జి.వి. కృష్ణ, నాగ మల్లీశ్వరి, రమేష్‌బాబు, చిట్టి వీరయ్య, ప్రవీణ్‌కుమార్, చిరంజీవి రాజు, పొట్టి శ్రీను, శేషిరేఖ, నాయుడు, వెంకటస్వామి, మురళీకృష్ణ, రాహుల్, చందర్ ముదిరాజ్, దేవేందర్, చంద్రమోహన్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతి దేవాలయానికి వాటర్ ప్యూరిఫై డొనేట్ చేసిన అంబాల రాజేశ్వరరావు

నాచారం (వాయిస్ టుడే):దేవాలయానికి వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా విజయ గణపతి దేవాలయానికి బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు వాటర్ ప్యూరిఫై డొనేట్ చేశారు. శనివారం సీతాఫల్మండి డివిజన్ బ్రాహ్మణ బస్తీలో ఉన్న ఆలయానికి బిజెపి సీనియర్ నాయకులు వెంకట రమణ, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరితో కలిసి అంబాల రాజేశ్వరరావు ఆలయ పూజారులకు మినరల్ వాటర్ మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రాజేశ్వరరావు ను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు నీటి ఇబ్బందులు ఉండొద్దని ఉద్దేశంతో సేవ దృక్పథంతో వాటర్ ప్యూరిఫై మిషన్ ఏర్పాట్లు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్ నాయుడు, శ్యామ్, క్రాంతి గిరి, లక్ష్మణస్వామి, శర్మ, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 31 మే 2026

## జూన్ 1 న డిమాండ్స్ డే పాటిద్దాం

ఖమ్మం , మే 30 ( వాయిస్ టుడే ): ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని,విలీనం ప్రక్రియ లో రిజిస్టర్డ్ కార్మిక సంఘాల కు ప్రాతినిధ్యం కల్పించాలని, కార్మికులకు ఎటువంటి నష్టం లేకుండా విలీనం ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలనీ తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలనిలి"2026 జూన్ 1 న డిమాండ్స్‌లి దే" పాటించాలని, ఆ రోజు ఉదయం నుండి డ్యూటీ కీ వెళ్లే కార్మికులు ముద్రించిన డిమాండ్ బ్యాడ్జెస్ ను ధరించి విధులకు హాజరు కావాలని టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ ఉ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది. ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు . వీరాంజనేయులు అధ్యక్షతన ఆన్లైన్ లో జరిగింది.సమావేశం లో ఆర్టీసీ లో ప్రస్తుత పరిస్థితుల గురించి, యాజమాన్యం తో జరిగిన చర్చలు గురించి సమీక్షించింది . కార్మికులు ఐక్యంగా చేసిన 3 రోజుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అలాగే మిగిలిన సమస్యలు పై యాజమాన్యం చర్చలు జరుపుతుంది అని హామీ ఇచ్చింది. నెల రోజులు కాలం పూర్తి అవుతున్నా విలీనం పై ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయక పోవడాన్ని సమావేశం తీవ్రంగా తప్పు బట్టింది.అలాగే యాజమాన్యం తో జరిగిన చర్చల లో కేవలం 5 సమస్యలు పైనే చర్చ జరిగిందని, మూడు మాత్రమే ఫైనల్ అయ్యాయని, అంగీకరించిన వాటిపై సర్క్యులర్ రావాల్సి ఉందని, దాంతో పాటు మరో మీటింగ్ ఎపుడు జరుగుతుందో ఇంకా స్పష్టత రాలేదని సమావేశం అభిప్రాయ పడింది.ప్రభుత్వం వెంటనే విలీనం ప్రక్రియ ప్రారంభించాలని,అందు కు అవసరం ఐన అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ను విలీనం కమిటీలో భాగస్వాములను చేయాలని, కార్మికులకు నష్టం జరగకుండా విలీనం క్రమం పూర్తి చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్ డబ్ల్యు ఎఫ్ అన్ని స్థాయిల కమిటీలు, నాయకులు డిమాండ్స్ డే పిలుపును జయప్రదం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సమావేశం పిలుపు ఇచ్చింది.

డిమాండ్స్ : విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.కార్మికులకు నష్టం లేకుండా విలీనం చేయాలి. విలీన కమిటీలో అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను భాగస్వాములను చేయాలి.రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

అలవెన్స్ ల పెంపుదలపై వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలి. జూనియర్ అసిస్టెంటుతో సహా అన్ని రకాల ప్రమోషన్స్ ను వెంటనే ఇవ్వాలి.

## నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్



ఖమ్మం, మే 30 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ.2.00 కోట్ల గ్రంథాలయ సెస్ నిధుల విడుదలకు మున్సిపల్ కమిషనర్ హామీ ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన గ్రంథాలయ సెస్ నిధులలో పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , కార్యదర్శి శ్రీమతి కె. కరుణ కుమారి, కార్యాలయ సిబ్బంది వి. అఖిల్, జె. భాస్కర్ రావులు ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర, శాఖ మరియు గ్రామీణ గ్రంథాలయాల నిర్వహణకు గ్రంథాలయ సెస్ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నందున పెండింగ్ నిధులను విడుదల చేయడం అత్యవసరమని వివరించారు. గ్రంథాలయాల నిర్వహణ, పాఠకులకు మెరుగైన సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధుల అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ నిధులలో లిరూ.2.00 కోట్లనులి త్వరలోనే జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం ఖాతాకు బదిలీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు . మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన హామీ పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా హర్షం వ్యక్తం చేస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## నందికొండ మున్సిపాలిటీ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా బుషరాజుల కృష్ణయ్య నియామకం

**రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, హీరే కార్ రమేష్ సహా పలువురు నేతల హాజరు**



నాగార్జునసాగర్ మే 29 వాయిస్ టుడే : నాగార్జునసాగర్ హిల్ కాలనీలో శనివారం నందికొండ మున్సిపాలిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా బుషరాజుల కృష్ణయ్య ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమం ఉద్యమ నాయకుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తెలంగాణ జానకి రెడ్డి హాజరై, కృష్ణయ్య కి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు హీరే కార్ రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కృష్ణయ్య ఫోరంను బలోపేతం చేస్తారని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల అధ్యక్షులు రెడ్డి నరసింహ, అనుముల మండల అధ్యక్షులు గోపిశెట్టి నరసింహ, నందికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు చంద్రమౌళి, ప్రముఖ నాయకులు దేశ్య నాయక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన కార్యదర్శి బుషరాజుల కృష్ణయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం, ఫోరం లక్ష్యాల సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు కృష్ణయ్య కి అభినందనలు తెలిపారు.

# ముధోల్‌లో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-- మహిళా సంఘాలకు రూ.10.27 కోట్ల రుణాలు, 117 మందికి కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: ఈ రోజు నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటలను విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం ముధోల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముధోల్ మహిళా సమైక్య సంఘాలకు రూ.10 కోట్ల 27 లక్షల 50 వేల బ్యాంకు రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే ఎన్ ఆర్ ఎల్ ఎం కేంద్ర నిధుల ద్వారా గొర్రె పిల్లల పెంపకం, గడ్డి విత్తనాలు, చాప్ కట్టర్ల కొనుగోలు కోసం రూ.5 లక్షల 20 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

అదే కార్యక్రమంలో ముధోల్ (79 మంది లబ్ధిదారులు) మరియు బాసర (38 మంది లబ్ధిదారులు) మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 117 మంది లబ్ధిదారులు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## అమ్మ మాట--అంగన్‌వాడీ బాటతో చిన్నారుల నమోదు పెంపు

**అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సర్పంచ్ భవాని శివప్రసాద్ పిలుపు**

చిగురుమామిడి, మే 30 (వాయిస్ ఆఫ్ ప్రజలు): చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక వేదికలని, మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని ఆకవరం గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిగురుమామిడి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన "అమ్మ మాట--అంగన్‌వాడీ బాట" కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచడం, చిన్నారుల్లో ప్రాథమిక విద్యా పునాదులను బలోపేతం చేయడం, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేయడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారి అంగన్‌వాడీలో చేరడం ద్వారా విద్యతో పాటు మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, ప్రీ-స్కూల్ విద్య, యూనిఫాంలు తదితర సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలపై అవగాహన పెంపొందించుకుని పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేయడంతో పాటు ప్రీ-స్కూల్ విద్య పూర్తి చేసిన పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధి, పోషణ, విద్యా పురోగతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఐసిడిఎస్ అధికారులు వివరించారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించి చిన్నారుల నమోదు పెంపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయలక్ష్మి రాజు యాదవ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇశ్రత్ సుల్తానా, వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ, అంగన్‌వాడీ టీచర్లు పన్యాల అనురాధ, గొల్లపల్లి ధనలక్ష్మి, ఉల్లెంగుల ఇందిర, బెజ్జంకి సంపూర్ణ, చిన్నారులు, వారి తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెంబి మండల ఆదివాసీ గ్రామాల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు సీపీఎం వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని యంగ్లాపూర్ చాకిరేవు గుమ్మెనా కొత్తగూడెం, రావిగూడ, వసుపెల్లి నాయకప్పగూడ తదితర ఆదివాసీ గ్రామాలలో అటవీ శాఖ అనుమతుల నిరాకరణ కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పేర్కొంటూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి మహాజరు సమర్పించారు. గత 30-40 సంవత్సరాలుగా సాగు అవసరాల కోసం వినియోగిస్తున్న బావుల పూడికతీతకు సైతం అనుమతులు ఇవ్వకపోవడం, అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాలు (ర్ ఓ ఫ్ ర్) కలిగిన గిరిజన రైతులకు బోర్లు, బావులు తవ్వుకునే అవకాశాలను నిరాకరించడం వల్ల వారి జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని సీపీఎం ప్రతినిధి బృందం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది.

అదేవిధంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, విద్యుత్ కనెక్షన్లు, త్రీఫేస్ కరెంట్ సౌకర్యాలు, తాగునీటి బోర్లు, సీసీ రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు వంటి మౌలిక వసతుల పనులు అటవీ శాఖ అనుమతుల లేమితో నిలిచిపోయాయని వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి అటవీ, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి పెండింగ్‌లో ఉన్న అన్ని పనులకు తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మహాజరును స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. పెంబి మండలంలో కొనసాగుతున్న నిరవధిక దీక్ష శిబిరాన్ని త్వరలో సందర్శించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీపీఎం ప్రతినిధి బృందంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూతన్ కుమార్ బొమ్మెన సురేష్, జిల్లా కమిటీ సభ్యులు శంబు, ఫసి ఉద్దీన్ పోశెట్టి, సీపీఎం పెంబి మండల యువ నాయకులు ఆత్రం బాపూరావు (దేనియల్), తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**ప్రజలపై అధిక ధరల భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిశీచండి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన ధరలను తగ్గించే వరకు పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మరియు టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ సర్కార్ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి ధరలు పెంచమని ప్రజలకు హామీ ఇచ్చి తర్వాత విపరీతంగా పెట్రోల్,డీజిల్ , వంటగ్యాస్ ధరలను పెంచేసి మరోవైపు ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు కుట్ర చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ మాయమాటలను కుట్రలను కుతంత్రాలను మతం ముసుగులో చేస్తున్న విభజన రాజకీయాలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించే వరకు అన్ని వర్గాల ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రామ్ లక్ష్మణ్, బక్కన్న, కె.లక్ష్మి, ఎస్,గంగన్న, వి.మహేందర్ మరియు నాయకులు గఫూర్ , చాంద్ పాషా,మోహన్,బాజీరావ్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారిపై విద్యుత్ వైర్లు సరిచేయాలని వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ జిల్లా సోన్ మండలం ఐబీ నుండి గాంధీనగర్ కు వెళ్లే తారు రోడ్డుపై 11 కెవి ఎల్ టి వైర్లు కిందికి ఉండటం వలన భారీ వాహనాలు వెళ్ళటానికి ఇబ్బందిగా ఉన్నది. పాక్ పట్ల, మాదాపూర్,రైతులు తాము పండించిన పంటలను మార్కెట్కు తీసుకెళ్లేటప్పుడు లారీలకు ఇబ్బందిగా ఉండటం వలన ఈరోజు సోన్ సబ్ స్టేషన్ లో ఏ ఈ కి గ్రామస్తులు వినతి పత్రం ఇవ్వటానికి వెళ్లగా అక్కడ స్థానికంగా ఉన్న సబ్ ఇంజనీర్ వినతిపత్రాన్ని తీసుకోవడం జరిగినది అలాగే ఎ ఈ వారం రోజులలో సమస్య పరిష్కరిస్తానని ఫోన్లో చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార గంగారెడ్డి, తోట వెంకట్ నక్కల.నవీన్, చిన్నయ్య,సొండి ముత్యం దేవేందర్,భీముడు, నక్కల ముత్యం, పెద్దోళ్ళ ముత్యం తదితరులున్నారు.

## బోరిగాం మాజీ సర్పంచ్ నాగుల నారాయణ రెడ్డిని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ జిల్లా సారంగాపూర్ శని వారం రోజున సారంగాపూర్ మండలం లోని బోరిగాం గ్రామం లో గత ఐదు రోజుల క్రితం మాజీ సర్పంచ్ నాగుల నారాయణ రెడ్డి చిన్నాన్న బోరిగాం గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మరెడ్డి మరణించినరు కావున 30.05.2026 శనివారం రోజున సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లక్ష్మరెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినరు. వారి వెంట డీసీసీ జిల్లా ట్రెజరర్ దశరథ్ రాజేశ్వర్ అడెల్లి రాజేశ్వర్ రావు,సారంగాపూర్ మార్కెట్ డైరెక్టర్ అహమ్మద్ ముక్తార్,తదితరులు ఉన్నారు.



VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
తెలుగు దినపత్రిక





# 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన గురుశిష్యులు

**పైలాన్ కాలనీ స్కూల్ 2000-2001 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**గురువులకు పాదాభివందనం..**

**గతాన్ని నెమరువేసుకున్న 2000-2001 బ్యాచ్ విద్యార్థులు.**

**25 ఏళ్ల అనుబంధానికి సన్మానాలతో స్వాగతం**

నాగార్జునసాగర్ మే 30 వాయిస్ టుడే: నాగార్జునసాగర్, పైలాన్ కాలనీ: ప్రభుత్వ మోడల్ హై స్కూల్ విద్యార్థులు పాత జ్ఞాపకాలు తిరిగొచ్చాయి. పైలాన్ కాలనీ గవర్నమెంట్ మోడల్ హైస్కూల్ 2000-2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారంసిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కలిసిన మాజీ విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. స్కూల్ రోజులు, గురువుల మందలింపులు, క్లాస్ అల్లర్లను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో భాగంగా తమను తీర్చిదిద్దిన గురువులకు కృతజ్ఞతగా సన్మానాలు చేశారు. హెడ్మాస్టర్ శేషు సార్, లింగయ్య సార్, ఆనంద ప్రతాప్ సార్, సత్యనారాయణ సార్, అహల్య లక్ష్మి టీచర్లను శాలువాలు, పూలమాలలతో సత్కరించి వారి ఆశీర్వాదం పొందారు. ఈ సమ్మేళనంలో వర్మ, యలమంద రాజు, అశోక్, రామేశ్వరి, దుర్గమ్మ, రజిని తదితర పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. కలిసి ఫోటోలు దిగి, పాత రోజులను గుర్తుచేసుకున్నారు.



# కిరాణ అండ్ జనరల్ కాన్ఫెక్షనరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఎస్సై పి. రాజుకీ సన్మానం

మక్తల్ మే 30 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ కిరాణా అండ్ జనరల్ కాన్ఫెక్షనరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి.రాజు గారిని మర్యాదపూర్వకంగా కిరాణా అండ్ జనరల్ కాన్ఫెక్షనరీ అధ్యక్షులు ఉ గౌరవ అధ్యక్షులు ఉందెకోడ్ రవికుమార్,ప్రధాన కార్యదర్శి మనసాని రంజిత్, కోశాధికారి మేడిశెట్టి పవన్ కుమార్, గౌరవ అధ్యక్షులు నూర్ పాషా, మాజీ అధ్యక్షులు రఘు ప్రసన్న బట్, వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సలహాదారులు చేపూర్తి ప్రభాకర్, ఆర్కే నసిరుద్దీన్, ఉప్పరి ఆంజనేయులు, ఎం. హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# ఈవీఎం గోదాం పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా శనివారం కలెక్టరేట్ సమీపంలో ఈవీఎం గోదాం కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రిజిస్టర్లను సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోదాం వద్ద నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని అలాగే పటిష్ట అగ్నిమాపక వ్యవస్థను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# కడ్తాల్‌లో భీమన్న దేవుని గజాల ఊరేగింపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30 : నిర్మల్ జిల్లా సోన్ మండల్ కడ్తాల్ గ్రామంలో శనివారం భీమన్న దేవుని గజాల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. పవిత్ర గంగా స్థానానికి తీసుకు వెళ్లే ముందు గజాలను గ్రామంలోని ఇంటింటికి భజంత్రీలతో నడుమ సాంప్రదాయ నుత్యాలతో ఘనంగా ఊరేగించారు. మహిళలు గజాలకు పసుపు కుంకుమలు స్మార్పించి భక్తి శ్రద్ధతో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం గంగస్థానం సోమవారం భీమన్న జాతర జరుగుతాయని గ్రామ సర్పంచ్ గుర్రం రాము, ముదిరాజ్ కులస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాదావత్ బాలాజీ



వాయిస్ టుడే /వైరా, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి జన్మదిన సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రముఖ నాయకుడు బాదావత్ బాలాజీ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ గారు మాట్లాడుతూ, ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న తాతా మధుసూదన్ గారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో తాతా మధుసూదన్ గారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోమవారం జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

**పండగ వాతావరణంలో ఇండ్లను ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే ప్రతినిధి ): వచ్చే నెల 1 వ తేదీన (సోమవారం) జిల్లా వ్యాప్తంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సామూహిక ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అర్హులైన వారిని ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తి చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సోమవారం మొత్తం 2750 ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. సోమవారం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం అన్ని మండలాలు, గ్రామాల్లో పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సంబంధిత మండల ప్రత్యేక అధికారి బాధ్యత తీసుకుని కార్యక్రమాలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. అన్ని ఇండ్లను పూలతో ముస్తాబు చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాల్లో ప్రజాప్రతినిధులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అందరికీ ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.




# మాజీ ఎమ్మెల్యే నరసింహులు దిష్టిబొమ్మ దగ్ధం

నాగార్జునసాగర్ మే 30 వాయిస్ టుడే : తెలంగాణ పదంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ ఉద్యమకారుల మహిళా అధ్యక్షులు జానకి రెడ్డి అన్నారు, శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు,ఉద్యమకారుల రాష్ట్ర మహిళా అధ్యక్షులు రాయితీ జానకి రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ హిల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే నరసింహులు దిష్టిబొమ్మనుదహనం చేశారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అనే పదమే డిక్షనరీలో లేదు అని మాట్లాడటం బక్కని నరసింహులు మూర్ఖత్వానికి పరాకాష్ట.కోట్లాది మంది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష,ఎందరో అమరవీరుల బలిదానాల ఫలంగా సాధించిన తెలంగాణను అవహేళన చేసే హక్కు ఎవరికీ లేదు,తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజల భావోద్వేగాలను కించపరిచేలా మాట్లాడిన నరసింహులు కంటే పెద్ద మూర్ఖుడు ఈ రాష్ట్రంలోనే లేదు.ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించదు,అని ఆమె హెచ్చరించారు.




# ఘనంగా పోచమ్మతల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**సర్పంచ్ భవిత ఆధ్వర్యంలో హోమం కార్యక్రమాలు..**

**పెర్కపల్లే గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటూ ప్రత్యేక పూజలు...**

**భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదం ఏర్పాటు..**



సైదాపూర్ (వాయిస్ టుడే):మండలంలోని పెర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చక బృందం సుబ్రహ్మణ్య శర్మ,శంకర శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారికి,పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను భక్తుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.గణపతి పూజ, పుణ్య వాచనం,రక్షాబంధనం, అఖండ దీపారాధన,నవగ్రహ, దంపతులచే హోమం కార్యక్రమాలను నిర్వహించారు.సాయంత్రం గ్రామ మహిళలచే కుంకుమార్చన,మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులకు,గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఆదివారం సాయంత్రం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ భవిత శ్రీనివాస్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొల్ల పరమేశ్వర్,వార్డు సభ్యుడు కాశవేణి రవీందర్, గ్రామస్తులు ముత్యాల మల్లేష్ యాదవ్,పోతరాజు శ్రీనివాస్, బోళ్ల శంకరయ్య,పోతరాజు శ్రీనివాస్,తిప్పని కుమార్, పోతరాజు శ్రీనివాస్,లక్కర్స్ బుచ్చయ్య,పోతరాజు అనిల్, జక్కోజు సుదర్శన్,పోతరాజు మల్లయ్య, పోతరాజు సాయిబాబా,బొల్ల శ్రీధర్, పోతరాజు అనిల్,లక్కర్స్ హరీష్, తిరుమలేష్,పోతరాజు వెంకటేశ్వర్లు,తిప్పని దేవయ్య, పోతరాజు కర్ణాకర్,పోతరాజు కనకయ్య,తిప్పని సురేష్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులకు వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30 రేపు అనగా 31.05.2026 రోజున పదవి విరమణ పొందనున్న నిర్మల్ జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ వారిని ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. 1983 లో గంగాధర్ కానిస్టేబుల్ గా నియామకమై, తర్వాత కాలంలో ఎస్సైగా పదోన్నతి పొంది, ప్రస్తుతం నిర్మల్ టౌన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు.దాదాపుగా 43 సంవత్సరాలు,1989 బ్యాచ్ కి చెందిన ఎస్.సుదర్శన్ (ఏ.ఎస్.ఐ) భైంసా టౌన్,37 సంవత్సరాలు,1989 బ్యాచ్ కి చెందిన ఎమ్.గణేష్(ఏ.ఎస్.ఐ),నిర్మల్ టౌన్,37 సంవత్సరాలు,1990 బ్యాచ్ కి చెందిన కె.వి.రాజా రెడ్డి,(హెడ్ కానిస్టేబుల్), లోకేశ్వరం పోలీస్ స్టేషన్,36 సంవత్సరాలు,1990 బ్యాచ్ కి చెందిన బి.మల్లేశ్వర్(హెడ్ కానిస్టేబుల్), మామడ పోలీసు స్టేషన్,36 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం తీరని లోటు అన్నారు.

వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా ఆరోగ్యంగా గడపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏవో యూనస్ అలీ, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, ఇతర పోలీసు సిబ్బంది,రిటైర్డ్ అవుతున్న కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్ పెల్లి సురేందర్‌కు ఘనంగా సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 30: నిర్మల్ పట్టణ ప్రముఖ డి ఎస్ కే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది స్పందన నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ చేస్తున్న సేవలకు గుర్తించి ఆసుపత్రి సిబ్బంది పుస్పూర్ శ్రీధర్, సుంకరి రాజేందర్ లు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజా సమస్యలపై, ప్రజా సంక్షేమం కోసం మరింత ప్రజల మధ్యలో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇందులో స్పందన దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, డిఎస్ కే మల్టి స్పెషల్ టిసిబ్బంది సలీం, తక్కుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
ఆదివారం 31 మే 2026

# టీచర్ల పట్ల ప్రభుత్వం తీరు గర్హనీయం

**మండుటెండల్లో ఉపాధ్యాయుల జనగణన విధులు**

**సర్వీస్ బుక్ ఆన్లైన్ - హెల్త్ కార్డ్స్ అంటూ హడావిడి**

**ఇబ్బందులను పట్టించుకోని అధికారులు**

**బీసీటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి**



కాజీపేట,వాయిస్ టుడే: ప్రజల దృష్టిలో సర్కారు బడుల టీచర్లకు వేసవి సెలవులను ఇచ్చింది కానీ వేసవి సెలవులలో ప్రభుత్వ టీచర్లు రికార్డు సృష్టిస్తున్న మండుటెండల మధ్య తీవ్రమైన వడగాల్పులతో అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా జనగణన విధులతో సతమతమవుతున్నారనీ బీసీ టీచర్స్ యూనియన్ (బిసిటియు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మే మొదటి వారం నుంచి జూన్ 9వ తేదీ వరకు జనగణన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇలా జనగణన విధులతో ముందుకు సాగుతున్న టీచర్లకు ప్రభుత్వ ఆదేశాలు ఇబ్బందిగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. బడిబాటలో పాల్గొనాలనే ఉత్తర్వులను జారీ చేసిన ప్రభుత్వం ఆ తర్వాత జనగణన విధులలో లేని టీచర్లు మాత్రమే బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారన్నారు. ఈ బడిబాట కొనసాగుతున్న క్రమంలోనే మళ్లీ జనగణన విధులను నిర్వర్తిస్తున్న టీచర్లకు ఇబ్బందిగా మారే విధంగా ప్రభుత్వం సర్వీస్ బుక్ ఆన్లైన్ ప్రక్రియను చేపట్టడం విచారకరమన్నారు. అలాగే హెల్త్ కార్డుల ప్రక్రియను కూడా పూర్తి చేయాలని హుకుం జారీ చేసిందనీ తెలిపారు. అటు సర్వీస్ బుక్కు ఆన్లైన్ చేయాలన్నా,ఇటు హెల్త్ కార్డు ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నా, ప్రభుత్వ టీచర్లు వారి వారి బడులకు వెళ్లాల్సిందేనని వివరించారు. జనగణన విధులకు వెళ్లలేక ప్రభుత్వ టీచర్లు వారు పనిచేస్తున్న బడులకు పరుగులు తీస్తున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న వివరాలను సర్వీస్ బుక్ లో నమోదు చేయించడానికి టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక్కో మండలంలో ఒక్కో విధంగా సర్వీస్ బుక్కు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతూ ఉండడంతో టీచర్లు రకరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జనగణ విధుల్లో సర్కారు బడుల టీచర్లు బిజీగా ఉన్నారని..సర్వీస్ బుక్కు ఆన్లైన్ ప్రక్రియను,హెల్త్ కార్డు వివరాల నమోదు ప్రక్రియను వాయిదా వేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విన్నపాలు చేసిన స్పందన కరువైందన్నారు. జనగణన విధులలో టీచర్లు ఉండడంతో ఈసారి బడిబాట లక్ష్యం నెరవేరకపోవచ్చుననే అనుమానాలను ప్రధానోపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. ఇటువంటి సమయంలో సర్వీస్ బుక్ ఆన్లైన్ ప్రక్రియ హెల్త్ కార్డు వివరాల నమోదు కార్యక్రమాన్ని వాయిదా వేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బిసిటియు కోరుతుందని పెరుమాండ్ల సాంబమూర్తి తెలియజేశారు.



# పాలమూరు మహిళ అరుదైన రికార్డు

**గంటపాటు పియానో కీబోర్డు వాయించిన చైతన్య**

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు**

పాలమూరు: గంట పాటు ఆగకుండా పియానో కీబోర్డును వాయించి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు పాలమూరు మహిళ. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌కాలనీకి చెందిన చైతన్య గృహిణి. భర్త శాంసన్ జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్. చైతన్యకు పియానో వాయించడమంటే ఇష్టం. ఏడాదిన్నరగా ఆన్‌లైన్ ద్వారా తరగతులు వింటూ, నైపుణ్యం పెంపొందించుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం 22 దేశాలకు చెందిన 2 వేల మంది విద్యార్థులతో పియానో కీబోర్డు వాయించే కార్యక్రమం నిర్వహించారు. గంట పాటు ఆగకుండా కీబోర్డును వాయించారు చైతన్య. ఈమెతో పాటు 777 మంది అర్హత సాధించారు.

29న సత్కారం..: చైతన్యకు మే 29న హైదరాబాద్‌లోని విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ధ్రువపత్రంతో పాటు ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. వరల్డ్ రికార్డును సాధించిన వారిలో తనకు అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. 2014లో బెంగళూరులో 400 మందితో ప్రదర్శన చేసి వరల్డ్ రికార్డు సృష్టించానని, తాజాగా మరోసారి ఘనత సాధించినట్లు చెప్పారు.



# ప్రతి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

ఉప్పునుంతల: ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణాంకాలు కీలకమని, ప్రతి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శనివారం ఆయన ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో ఉపాధి పనులు, ఇంటింటి గణన, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించారు. అంతకుముందు మామిళ్లపల్లిలోని లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. జూన్ 1 నాటికి ఇంటింటి గణన ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఉపాధి పనులను కూలీలంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సునీత, ఎంపీడీవో వరుణ్ తేజ, ఉప తహసీల్దార్ రమేష్, ఏవో రమేష్, సింగిల్ విండో సీఈవో రవీందర్‌రావు, ఆలయ ఛైర్మన్ నరసింహారావు, సర్పంచ్ మోహన్ గౌడ్, తదితర అధికారులు ఉన్నారు.



# మార్కండేయ కాలనీలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతం

**సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-30 వాయిస్ టుడే : సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, నేరాల నివారణపై అవగాహన కల్పించడం ప్రజా భద్రతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు ఎస్సై చంద్రకుమార్ లు హాజరై,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మహిళల భద్రత, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్లు ఇతర శాంతిభద్రతల సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న ఆరు నాలుగు చక్రాల వాహనాలు, పద్నాలుగు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ ఇతర అవసరమైన పత్రాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజలు పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావును మర్యాద పూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-30 వాయిస్ టుడే : ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిన సందర్భంగా, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాను. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, ఉపాధి అవకాశాల పెంపు, అలాగే అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం వంటి పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది. కార్మికుల సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సంకల్పించామని తెలియజేశాను.ఈ సందర్భంగా విజయరమణ రావు అభినందిస్తూ, సంస్థ అభివృద్ధికి, కార్మికుల హక్కుల సాధనకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని, ఐఎన్టియుసి సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. వారి సూచనలు, ఆశీస్సులు నాకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను కలిగించాయి.ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంస్థ బలోపేతానికి నా వంతు సేవలను అందిస్తానని ఈ సందర్భంగా మరోసారి హామీ ఇస్తున్నాను. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తూ సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు...



# నేడే ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్ వాకర్స్ ఎన్నికలు

**దొంతి వర్సెస్ ఇనుగాల**

**సాధారణ ఎన్నికలను తలపించేల ప్రచారం**

హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్స్ వాకర్స్ ఎన్నికలు ఈ రోజు జరగనున్నాయి. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆర్ట్స్ కళాశాల లో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం సుమారుగా 1500మంది వాకర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న వాకర్స్ ఎన్నికలు దొంతి వర్సెస్ ఇనుగాల మధ్యే ప్రధాన పోటీగా కనిపిస్తుంది. అధ్యక్ష పోటీలో ఉన్న దొంతి తిరుపతి రెడ్డి,ఇనుగాల దేవేందర్ రెడ్డి మధ్యే ప్రధాన పోటీ అన్నట్టుగా ప్రచారం సాగింది. శనివారం సాయంత్రం వరకు గ్రౌండ్ లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పోటీ చేస్తున్న దొంతి తిరుపతి రెడ్డి,ఇనుగాల దేవేందర్ రెడ్డి లు వాకర్స్ ను కలుస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్ లో వాకర్స్ కు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని,ప్రశాంత వాతావరణం కల్పించడం తమ ప్రధాన ఎజెండా గా అభ్యర్థులు ప్రచారం చేశారు. ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్ వాకర్స్ ఎన్నికలు సాధారణ రాజకీయ ఎన్నికల వాతావరణం తలపిస్తున్నాయి. ప్రచారం సందర్భంగా అభ్యర్థులు తమ మద్దత్తుదారులతో గుంపులు గుంపులుగా ప్రచారం నిర్వహించారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే డప్పు వాయిద్యాలతో తమ ప్రచారం నిర్వహించారు.



# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-30 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం నుండి ఐదు సార్లు శాసన సభ్యులుగా రెండు సార్లు మంత్రి గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మాత్యులుగా ప్రజలకు రాష్ట్ర అభివృద్ధి కోసం వారు చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. ఐటి కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి రప్పిస్తూ ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శ్రీధర్ బాబు కృషిని ఎవరు కాదన లేరన్నారు. శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, డిసిసి కార్యదర్శి మోబిన్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, పల్ల సురేష్, పన్నాల రాములు, అమిరి శెట్టి రాజలింగం,సర్పంచులు, కౌన్సిలర్ లు చింతల రాజు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు..

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**